
నేటి దినపత్రిక
# సూర్య
www.suryatelugudaily.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, మహబాద్, భూపాలపల్లి, ములుగు, జనగామ
మంగళవారం | 30 | జనవరి | 2024 | పేజీలు : 8




## సూర్య డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎస్పీ శబరిష్




6 లో

# పల్లె దవఖాన ప్రారంభోత్సవం



భీమదేవరపల్లి జనవరి 29 ( సూర్య మేజర్ న్యూస్ ): ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడానికి పల్లె దవాఖానాను ప్రారంభించిన రాష్ట్ర రవాణా ,బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ . సోమవారం మండలంలోని ముల్కనూర్ లో నూతనంగా రూ. 20లక్షలతో నిర్మించిన పల్లె దవాఖానాను మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఎల్లె దవాఖానా లో వైద్యులు, ల్యాబ్, ఫార్మసీ, ఓపి గదులను మంత్రి రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేసారు. అనంతరం రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి మీడియాతో మాట్లాడుతూ ముల్కనూరుతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఉపయోగపడే విధంగా ముల్కనూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అప్ గ్రేడ్ చేయాలని, అప్ గ్రేడ్ చేసే విషయమై ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ దామోదర రాజనరసింహలతో మాట్లాడతానని అన్నారు. రాబోయే ఎండాకాలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టామని తెలిపారు. వివిధ అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా మండలంలోని బొల్లోనిపల్లి గ్రామంలో రూ.170 లక్షలతో గట్ల నర్సింగాపూర్ వరకు రోడ్డు నిర్మాణ పనులకు, గట్ల నర్సింగాపూర్ గ్రామంలో 20 లక్షలతో నూతనంగా గ్రామపంచాయతీ భవన నిర్మాణ శంకుస్థాపన, చంటయ్యపల్లి గ్రామానికి 50 మిగతా 2లో..

### పలు అభివృద్ధి పనులు శంకుస్థాపన చేసిన మంత్రి పొన్నం



## ప్రత్యామ్నాయ దారులపై ప్రత్యేక ఫోకస్

దొడ్ల వద్ద రహదారి పటిష్టత పరిశీలన

గోవిందరాజుల ఊరేగింపు మార్గం పనులు ముగింపు దిశగా ఆదేశాలు జారీ

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఐఏఎస్

జిల్లా ఎస్‌పి శబరిష్ ఐపిఎస్

2 లో

## ప్రజావాణి కార్యక్రమంలో 102 వినతి పత్రాలు అందుకున్న కలెక్టర్ సిక్త పట్నాయక్

### సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా అన్ని శాఖల వారికి ఆర్డర్ పాస్ చేసిన కలెక్టర్




హనుమకొండ మేజర్ న్యూస్ సూర్య జనవరి( 29 ): హనుమకొండ జిల్లాలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ నందు ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించే విధంగా ఆయా శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ మిగతా 2లో..




### పటిష్టమైన ఓటరు జాబితాకు

## ఇంటింటి సర్వే చేపట్టాలి

### ఓటరు జాబితా కార్యక్రమాన్ని సమీక్షించిన పరిశీలకులు బాల మాయాదేవి

మహబూబాబాద్ ప్రతినిధి, జనవరి 29,మేజర్ న్యూస్ (సూర్య): పటిష్టమైన ఓటరు జాబితా రూపొందించేందుకు ఇంటింటి సర్వే చేపట్టాలని ఓటర్ల జాబితా పరిశీలకులు బాల మాయాదేవి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా అధికారుల సముదాయం మిగతా 2లో..

# పల్లె దవఖాన ప్రారంభోత్సవం



ప్రజావాణి కార్యక్రమంలో 102 వినతి పత్రాలు అందుకున్న కలెక్టర్ సిక్త పట్నాయక్



మొదటి పేజీ తరువాయి..

జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను కలెక్టర్ సిక్తా పట్నాయక్, అదనపు కలెక్టర్ మహేందర్ జి ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆయా శాఖల అధికారులు పరిష్కరించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. వివిధ సమస్యలపై ప్రజల నుండి 102 వినతులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తును త్వరగా పరిష్కరించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ అశ్విని తాణాజి వాఖడే



వరంగల్ జిల్లా ప్రతినిది జనవరి 29 మేజర్ న్యూస్ (సూర్య): ప్రజా వాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని అని జిల్లా అధికారులకు జిల్లా అదనపు కలెక్టర్ అశ్విని థానాజి వాకడే అన్నారు. జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశ్విని తాణాజి వాకడే, ఆర్డీవో వాసు చంద్ర, నర్సంపేట ఆర్డీవో కృష్ణా వేణి, డిఆర్డిఓ పిడి సంపత్ రావు, జడ్పీ సీఈవో రాం రెడ్డి, లతో కలసి ప్రజల నుండి పలు సమస్యలపై వినతులు స్వీకరించారు.ఈ ప్రజావాణి లో 21 శాఖలకు సంబంధించి మొత్తం 103 దరఖాస్తులు రాగా రెవెన్యూ 47, జి డబ్ల్యు యం సి నుండి 13 దరఖాస్తులు వచ్చాయి.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి లో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేసి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. హైదరాబాద్ ప్రజా దర్బార్ లో లో రెండు విడతలుగా నిర్వహించిన (ప్రజా దర్బార్)ప్రజావాణిలో జిల్లాకు సంబంధించి 225 ధరఖాస్తులు వచ్చాయని, వాటి సత్వర పరిష్కార నిమిత్తం సంబంధిత శాఖలకు పంపడం జరిగిందని, ఇంకను పెండింగ్ లో ఉన్న దరకాస్తులను త్వరగా పరిష్కరించాలని, అన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు , అర్జీదారులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

లక్షలతో రోడ్డు నిర్మాణ శంకుస్థాపన, రసూల్ పల్లి 20 లక్షలతోగ్రామపంచాయతీ భవన నిర్మాణం శంకుస్థాపన, మల్లారం గ్రామంలో 20 లక్షలతో గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలకు మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, ఎంపీపీ జక్కుల అనిత రమేష్ యాదవ్ ,స్థానిక తహశీల్దార్ ప్రవీణ్ కుమార్, ఎంపిడివో భాస్కర్, ఎం పి ఓ నాగరాజు, డి ఈ సాంబశివరెడ్డి ఏ ఈ సంతోష్ ,డిప్యూటీ డీఎంహెచ్వో లు డాక్టర్ యాకుబ్ పాషా, డాక్టర్ ఉమాశ్రీ, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజశేఖర్, కాజీపేట ఏసిపి డేవిడ్రాజ్, సిఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై లు సాయిబాబు, వెంకటేశ్వర్లు, సర్పంచ్ లు మాద్దుల కొమురయ్య, రాజు , ఎర్రబెల్లిచంద్రకళ తిరుపతిరావు, గుంటి ఓదెలు, కన్నెబోయిన కళా సత్తయ్య, గూడెల్లి రాజిరెడ్డి, ఎంపీటీసీలు రాజమణి శ్రీనివాస్, లలిత శ్రీనివాస్, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు కేతిరిలక్ష్మారెడ్డి, అశోక్ ముఖర్జీ, వెంకట్ నారాయణ గౌడ్ ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టం పెల్లి ఐలయ్య ,కొడకండ్ల సుదర్శన్ రెడ్డి, చాడా సత్యనారాయణరెడ్డి , గుర్రాల మహేందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి,ఒద్దులసంపత్ కుమా ర్, సంపత్ కుమార్ మాడుగుల, కొలుగురి రాజు, ఆదరి రవీందర్ ,బొల్లంపల్లి ప్రకాష్ బొల్లంపల్లి షెడ్రిక్ , ఊస కోయిల ప్రకాష్ ,సామల లింగమూర్తి , నారగోని నరేందర్ గౌడ్



,సిపిఐ నాయకులు అదరి శ్రీనివాస్ ,కర్రే. బిక్షపతి , ఆయా గ్రామపంచాయతీ వార్డు సభ్యులు అధికారులు , మండల కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



## ప్రత్యామ్నాయ దారులపై ప్రత్యేక ఫోకస్

ఏటూరు నాగారం జనవరి 29. మేజర్ న్యూస్ సూర్య : సమ్మక్క సారలమ్మ జాతర సమీపిస్తున్నందున జాతర పనులను శరవేగంగా పూర్తి చేసేలా జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్ పి చర్యలను చేపడుతున్నారు ఇందులో భాగంగా ఈ రోజు దొడ్ల వద్ద ప్రత్యామ్నాయ రహదారి పనులను దాని యొక్క దృఢత్వాన్ని పరిశీలించారు. చతిస్గడ్ భద్రాచలం నుండి మేడారం వచ్చు ప్రజలు చిన్నబోయినపల్లి దొడ్ల కొండయ్ మీదుగా మేడారం వస్తారని అయితే గత జులై లో సంబవించిన ఆకస్మిక భారీ వరదల వలన కొండయ్ వంతెన కొట్టుకుపోగా జిల్లా యంత్రాంగం ప్రత్యామ్నాయ రహదారిని నిర్మించి భారీ వాహనాలు వెళ్లినా తట్టుకునేలా నిర్మించడం జరిగిందని, ఈ మార్గంలో కేవలం ప్రైవేట్ వాహనాలు మాత్రమే అనుమతించబడతాయని ప్రభుత్వ వాహనాలైన ఆర్టీసీ బస్సులు తాడ్వాయి గుండా మేడారంకు చేరుకుంటాయని తెలియచేసారు. అనంతరం కొండయ్ గ్రామంలోని గోవిందరాజుల ఆలయాన్ని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్ పి గోవిందరాజుల ఊరేగింపు మార్గాన్ని పరిశీలించి అవసరమగు ప్రాంతాలలో నిర్మాణాల పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఐ టీ డి ఏ పి ఓ అంకిత్ ఐ ఏ ఎస్ ఏటూరునాగారం ఏ ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐ పి ఎస్ ఆర్ అండ్ బి డి ఈ రఘువీర్ ఏటూరునాగారం సి ఐ రాజు ఎస్ ఐ కృష్ణ ప్రసాద్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## పటిష్టమైన ఓటరు జాబితాకు ఇంటింటి సర్వే చేపట్టాలి




మొదటి పేజీ తరువాయి..

కలెక్టర్ సమావేశం మందిరంలో ఓటర్ల జాబితా పరిశీలకులు శ్రీమతి బాల మాయాదేవి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ తో కలిసి మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గ ఓటర్ల జాబితాపై అదనపు కలెక్టర్లు ఆర్డీవోలు, తహసీల్దార్ లతో కలిసి సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పరిశీలకులు బాల మాయాదేవికి వివరిస్తూ జిల్లాలో రెండు నియోజకవర్గా లలో 539 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్టు చెప్పారు.ఆయా కేంద్రాల పరిధిలో ఓటర్ల జాబితా రూపకల్పనకు ఈ నెల 21,22 తేదీలలో బిఎల్ఓ లతో స్పెషల్ డ్రైవ్ చేపట్టామన్నారు. 2024 జనవరి 1వతేది నాటికి18 సంవత్సరాలు నిండిన వారికి ఓటుహక్కు కల్పించేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. స్థానికంగా ఉన్న పోలింగ్ కేంద్రంలో బి.ఎల్.ఓ.లు దరఖాస్తులు స్వీకరించడం జరిగిం దని, ఆన్లైన్ ద్వారా బి.ఎల్.ఓ.లు ఓటర్లకు అవగాహనపరిచిదరఖాస్తులను యాప్ ద్వారా స్వీకరించడం జరుగుతున్నదని వివరించారు.డబుల్ ఓటర్లు, వలస ఓటర్లు పరిశీలిస్తూ తొలగింపుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.100% సమీక్షిస్తూ చర్యలు తీసుకుంటున్నామన్నారు .అనంతరం ఓటర్ జాబితా పరిశీలకులు బాల మాయ దేవి మాట్లాడుతూ పటిష్టమైన ఓటరు నమోదు కు ఇంటింటి సర్వే అవసరమన్నారు.ఫారం 6, 7, 8 ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిష్కరించేందుకు క్షుణ్ణంగా పరిశీలించి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి ఒక్క ఓటు నమోదుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.ఆన్లైన్ ద్వారా యాప్ లో నమోదు, పెండింగ్ లిస్ట్ లను ఆమె పరిశీలిస్తూ...వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి నోటీస్కు తప్పనిసరిగా రసీదు పొందాలన్నారు.స్వీప్ కార్యక్రమాలను మరింత విస్తరింప చేయాలని, బస్టాండ్ ల వద్ద ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలన్నారు. కళాశాలల విద్యార్థులతో గుర్తించిన అంబాసిడర్స్ తో ఓటు హక్కు విశిష్టతను తెలియజే యాలన్నారు.సాధ్యమైనంత వేగవంతంగా పెండింగ్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ చేపట్టాలని సూచించారు. మృతుల ఓటర్లు తొలగింపులో డెత్ సర్టిఫికెట్లు పరిశీలన చేస్తూ కుటుంబ సభ్యులతో వాంగ్మూలం తీసుకోవాలన్నారు.ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ లు లెనిన్ వత్సవ్, డేవిడ్, స్వీప్ నోడల్ అధికారి డిఆర్డిఏ పిడి సన్యాసయ్య,మహబూబాబాద్, డోర్నకల్ ఆర్డీఓ లు అలివేలు, నరసింహారావు,మహబూబాబాద్, కురవి తహసీల్దార్ లు భగవాన్ రెడ్డి, సునీల్ రెడ్డి, సీరోల్ తాసిల్దార్ నరేష్, ఎన్నికల విభాగం అధికారులు పవన్ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు సత్వర చర్యలు చేపట్టాలి

### అదనపు కలెక్టర్ లెనిన్ వత్సవ్ టొప్పో

మహాబూబాబాద్ ప్రతినిధి, జనవరి 29,మేజర్ న్యూస్ (సూర్య): అధికారులు ప్రజలనుండి ప్రజావాణి దరఖాస్తులలోని సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సవ్ టొప్పో అన్నారు. సోమవారం ఐ.డి.ఓ.సి. లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణీ లో 73 దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా నెల్లికుదురు మండలం నైనాల రెవెన్యూ విలేజ్ హనుమాన్ తండా కు చెందిన భూక్య బిక్షం ఎస్.ఆర్.ఎస్.పి. కాలువ క్రింద సాగు చేసుకుంటున్న తనకు ఇంకా కొందరు రైతుల యొక్క భూములు మొత్తం కలిపి 52 ఎకరాల భూమి ఉంది. ఆయకట్టు క్రింద పంటలు పండించుకున్న భూమి లోనికి నీరు రాకుండా కొందరు వ్యక్తులు నీటిని దారి మళ్లిస్తున్నారు. దయతో అట్టి ఆయకట్టు క్రింద సాగు చేస్తున్న మా భూములకు నీటి లభ్యతను చేకూర్చి తగు న్యాయం చేయాలని కోరారు.వరంగల్ జిల్లా గీసుకొండ మండలం గొర్రెకుంట గ్రామానికి చెందిన బి. కిరణ్ కుమార్ జులై లో జిల్లా వైద్య శాఖ కార్యాలయం లో ఎర్లీ





ఇంటర్ వెన్షనిస్ట్ కం స్పెషల్ ఎడ్యుకేషన్ పోస్ట్ ఎంపిక కోసం దరఖాస్తు చేసుకుని యున్నానని, అట్టి పోస్టునకు కావలసిన అర్హతలు అన్ని ఉన్నా తనను కాదని తన కంటే తక్కువ మార్కులు వచ్చిన వారిని అట్టి ఉద్యోగానికి ఎంపిక చేసారని మెరిట్ ప్రకారం తనకు ఉద్యోగం కలిపించి తగు న్యాయం చేయాలని కోరారు. మరిపెడ మండలం దంట్ల కుట్ట తండాకు చెందిన జి.హట్టి తన ఇంటి ముందున్న ఉన్న మురుగు కాలువలో ఇతర ఇండ్ల నుండి వచ్చే మురుగు ని కలపడం తో అట్టి నీరు తన ఇంటి పక్కన ఉన్న పంట పొలాలలోకి కలుషితమైన నీరు చేరుతున్నదని అదేవిధంగా దోమలు ద్వారా ఇబ్బందులకు గురి అవుతున్నామని సమస్య పరిష్కరించి తగు న్యాయం చేయాలని కోరారు.చిన్న గూడూరు మండలానికి చెందిన కె. సంధ్య మహాబూబాబాద్ లోని మెడికల్ కాలేజీ లో ఔట్ సోర్సింగ్ పద్దతిలో వార్డ్ ఉమెన్ పోస్టుకు అన్ని అర్హతలు ఉన్నాయని అట్టి ఇద్యోగానికి ఎంపిక చేసి తగు న్యాయం చేయాలని కోరారు. మహబూబాబాద్ మండలానికి చెందిన కొంత మంది రైతులు బ్యాంకు ల ద్వారా తమ పోడు పట్టాలకు క్రాప్ లోన్ ఇప్పించగలరని కోరారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సి. ఈ. ఓ. రమాదేవీ, డి.ఆర్.డి.ఎ. పి.డి.సన్యాసయ్య,జిల్లా అధికారులు, మండల అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు ఇష్టపడి చదవాలి

### ఎస్ఐ మచ్చ సాంబమూర్తి

### కస్తూర్బా గాంధీ విద్యార్థులకు ప్యాడ్లు పెన్నుల పంపిణీ



గణపురం జనవరి 29 మేజర్ న్యూస్ సూర్య:ప్రతి విధ్యార్థి ఇష్టంతో చదవాలని గణపురం ఎస్ఐ మచ్చా సాంబమూర్తి అన్నారు. సోమవారం హైదరాబాద్ సౌత్ జోన్ డిసిపి పోతరాజు సాయి చైతన్య ఐపీఎస్ జన్మదినాన్ని పురస్కరించుకొని పాఠశాలలో చదువుతున్న 50 మంది పదవ తరగతి విద్యార్థినిలకు కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఎస్సై మచ్చ సాంబమూర్తి చేతులమీదుగా ప్యాడ్లు పెన్నులను అందజేశారు. అనంతరం పాఠశాల విద్యార్థులందరికీ స్వీట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపల్ లావణ్య కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మండల స్థాయి చెకుముఖి సైన్స్ సంబరాలు

### జన విజ్ఞాన వేదిక మండల కన్వీనర్ నరహరి ఇంద్రారెడ్డి



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావుపేట హైస్కూల్ లో మండల స్థాయి చెకుముఖి సైన్స్ సంబరాలను జనవిజ్ఞాన వేదిక ఆధ్వ ర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి మోతె ఇంద్రసేనా రెడ్డి, మండల నోడల్ ఆఫీసర్ బైరి సరళ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంనుద్దేశించి మండల జనవిజ్ఞాన వేదిక కన్వీనర్ నరహరి ఇంద్రారెడ్డి మాట్లాడారు.విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథంను పెంపొం దించుటకు అలాగే మూఢనమ్మకాల పై అపోహలను తొలగించుటకు ఈ చెకుముఖి సైన్స్ సంబరాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. మండల నోడల్ ఆఫీసర్ సరళ మాట్లాడుతూ విద్యార్థులలో సైన్స్ పరిజ్ఞానంను పెంపొందించుటకు ఈ చెకుముఖి సైన్స్ సంబరాలు ఉపయోగపడుతాయని తెలిపారు. జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి మోతె ఇంద్రసేనరెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం విద్యార్థులు ఈ చెకుముఖి సైన్సు సంబరాలు పోటీలలో అధిక సంఖ్యలో పాల్గొని సైన్స్ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. అలాగే చెన్నారావుపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు మానుపాటి పాపమ్మ మాట్లాడుతూ నిత్య జీవితంలో సైన్స్ ఉపయోగం గురించి క్లుప్తంగా విద్యార్థులకు వివరించారు. మండల స్థాయిలో ప్రధమ విజేతలుగా ఉప్పరపల్లి హైస్కూల్, సిద్ధార్థ హైస్కూల్ లు నిలిచాయి.ఈ విజేతలు ఫిబ్రవరి 3 న జిల్లా స్థాయి లో జరిగే పోటీలలో పాల్గొనాలని జనవిజ్ఞాన వేదిక మండల కన్వీనర్ ఇంద్రారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక మండల కో కన్వీనర్ పత్తి నర్సింహారెడ్డి, ఉపాధ్యాయులు రమణయ్య, శ్రీనివాస్, సంతోష్, కృష్ణ, జగదీష్, శ్రవణ్, పల్లవి, సుధాకర్, నర్సింహారాములు, సీఆర్పీ లు సంపత్, స్వామి, హేమలత, తదితరులు పాల్గొన్నారు.

# రమాబాయి అంబేద్కర్ జయంతిని జయప్రదం చేయాలి



### అల్ యూత్....చలో కొయ్యూర్

### మహాముత్తారంలో ఆహ్వాన కరపత్రం ఆవిష్కరణ

### కాళేశ్వరం జోనల్ అధ్యక్షుడు కుమార్ యాదవ్

మహాముత్తారం. మేజర్ న్యూస్. సూర్య: బారత రాజ్యాంగ నిర్మాత, బారత రత్న డా.బాబా సాహెబ్ సతీమణి మాత రమాబాయి అంబేద్కర్ 126వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని అల్ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ రిజిస్ట్రేషన్ 542 (ఏఈడబ్ల్యుఎస్) జాతీయ అధ్యక్షురాలు వేముల జ్యోతి, రాష్ట్ర అధ్యక్షుడు లింగమల్ల శంకర్ ఆదేశాల మేరకు ఫిబ్రవరి 11న ఆదివారం మల్హార్ మండలంలోని కొయ్యూర్ కమ్యూనిటీ హాల్లో మాత రమాబాయి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని అల్ ఎంప్లాయిస్ సొసైటీ కాళేశ్వరం జోనల్ అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్ తెలిపారు. మహాముత్తారం మండలంలోని ములుగుపల్లి గ్రామంలో జయంతి ఉత్సవాల ఆహ్వాన కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడారు అల్ ఎంప్లాయిస్ సొసైటీ ఆధ్వర్యంలో సామాజిక కార్యక్రమాలు చేస్తున్న నేపథ్యంలో ఈ జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు.మెరుగైన సమాజ నిర్మాణం కృషి చేయాలనుకునేవారు,మహనీయుల అభిమానులు మంథని,కాటారం డివిజన్ల నుంచి ఉద్యోగులు, కార్మికులు,కర్షకులు,అంబేద్కర్ వాదులు,విద్యార్థులు, మేధావులు, కులమత,లింగ విబేధాలు లేకుండా సబండా వర్గాల ప్రజలు వందలాదిగా స్వచ్ఛందగా తరలిరావాలని విజ్ఞప్తి చేశారు.

ఈ ఉత్సవాలకు హాజరైన ప్రతి ఒక్కరికి సొసైటీలో ఉన్న వనరుల మేరకు మాత రమాబాయి జీవిత చరిత్ర గ్రంధాలను ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. ఆహ్వాన పత్రాలు ఇంటింటా అందజేయునట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు బండి సుధాకర్, సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, ప్రజలు పాల్గొన్నారు.

## ఉత్తమ గ్రామపంచాయతీగా ములుగు పల్లి



మహా ముత్తారం జనవరి 29 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తార మండలంలోని ములుగు పల్లి గ్రామపంచాయతీ 2022-2023 మరియు 2023-2024 సంవత్సరాలకు సంబంధించి గ్రామపంచాయతీ లో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించి.. సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక,జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో లో జిల్లా లో ఉత్తమ గ్రామపంచాయతీ గా ములుగు పల్లి గ్రామపంచాయతీ ని ఎంపిక చేసి చింతల కుమార్ యాదవ్, (జోనల్ ప్రెసిడెంట్) బండి సుధాకర్ , (వైస్ ప్రెసిడెంట్) ఆధ్వర్యంలో గౌరవ సర్పంచ్ శదూలం మల్లయ్య గౌడ్,ని మరియు పంచాయతీ కార్యదర్శి పాగే లక్ష్మి ని శాలువాలతో సన్మానించి ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డ్ ను అందించారు. ఈ కార్యక్రమం లో వార్డ్ మెంబర్ కొరల్ల సమ్మయ్య ,పెండ్యాల వైకుంఠం, తమ్మడి బాలయ్య , మరియు గ్రామపంచాయతీ సిబ్బంది.. పాల్గొన్నారు.

## చెకుముకి టాలెంట్ టెస్ట్ లో మొదటి స్థానంలో నిలిచిన కొత్తూరు (ఇ) ఉన్నత పాఠశాల

### విద్యార్థులను అభినందించిన ప్రధానోపాధ్యాయులు ఇస్లావత్ లచ్చిరాం నాయక్ , ఉపాధ్యాయులు



సీరోల్ జనవరి 29: మేజర్ న్యూస్ (సూర్య): శనివారం రోజు కాంపల్లి ఉన్నత పాఠశాలలో సీరోల్ మండల స్థాయిలో నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్టులో కొత్తూరు (సీ) ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు నాయిని శ్రీశాంత్ , కోండ్లే ఉషశ్విని , కోండ్లే ఉషా చరణ్ పాల్గొని మండల ప్రథమ స్థానంలో నిలిచారు..ఈ సందర్భంగా విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించి వారిని ప్రధానోపాధ్యాయులు ఇస్లావత్ లచ్చిరాం నాయక్ అభినందించారు.ఇదే స్ఫూర్తితో జిల్లా స్థాయిలో జరిగే టెస్ట్ లో కూడా ప్రథమ స్థానంలో నిలవాలని కోరారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు శీలం సుగుణాకర్ , గుగులోత్ భద్రు,అసోద రవికుమార్,రుద్రరపు వెంకటాచలం, పొడిశెట్టి శ్రీనివాస్, షేక్ దస్తగిరి, గోండు మాధవరావు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## నర్సరీలను పరిశీలించిన ఎంపీడీవో



కాటారం, జనవరి 29, మేజర్ సూర్యా న్యూస్: మండలంలోని పలు గ్రామాల్లో నర్సరీలను ఎంపీడీవో శంకర్ నాయక్ సందర్శించారు. మండలంలోని మేడిపల్లి, మద్దులపల్లి, ధన్వాడ, ఒడిపిల వంచ, వీరాపూర్ నర్సరీలలో మొక్కల పెంపకం తీరును నర్సరీల అభివృద్ధిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ క్రమము తప్పకుండా మొక్కలకు నీరును అందించానీ వాచర్లకు సూచించారు. పాలిథిన్ బ్యాగులలో మట్టి, ఎరువు నింపి మొక్కలు నాటాలనీ అన్నారు.,నర్సరీలలో షెడ్ నెట్లోను కూడా ఏర్పాటు చేసి ఎక్కువ శాతం మొక్కలు మొలికెత్తేలా, పెరుగుదల ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఉపేంద్రయ్య, సర్పంచ్ కోడి రవికుమార్, కార్యదర్శి అపర్ణ, టెక్నికల్ అసిస్టెంట్లు, క్షేత్ర సహాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి మతతత్వ కార్పోరేట్ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలి

### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బంద్ సాయిలు

కాటారం, జనవరి 29,మేజర్ సూర్యా న్యూస్: బిజెపి ప్రభుత్వం మతతత్వ కార్పొరేట్ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బంద్ సాయిలు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యం సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బందు సాయిలు పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యా ,వైద్యం ప్రమాదంలో పడ్డాయని అన్నారు. నిత్యవసర సరుకులు ధరలు పెరగడమే కాకుండా దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టే విధంగా బిజెపి ప్రభుత్వ వ్యవహార శైలి ఉందని పేర్కొన్నారు.కార్మిక కర్షక శ్రామిక రైతాంగాన్ని మోసం చేస్తూ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించకుండా ప్రజలు పోరాటాలు చేయకుండా పక్కదారి పట్టించడానికి మతవిద్వేషాలను లేవనెత్తుతుందని తెలియజేశారు. లౌకిక దేశంలో చిచ్చులు పెట్టే విధంగా దేశ విచ్చినానికి బిజెపి ప్రభుత్వం కుట్రలు పన్నుతుందని తెలిపారు. బిజెపి ప్రభుత్వం చేస్తున్న మతతత్వ కార్పోరేట్ ప్రజా విద్యార్థి యువజన కార్మిక శ్రామిక రైతాంగ వ్యతిరేక విధానాల్ని తిప్పికొడుతూ రానున్న రోజులలో బిజెపిని గద్దె దించే విధంగా ప్రజలు ఆలోచించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి చిన్న రాజేందర్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శ్రీకాంత్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మహేందర్, మల్లయ్య, శ్రీధర్, జాడి మల్లేశ్వరి , అప్పాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

### గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఓటు కోసం

## దరఖాస్తు చేసుకోవాలి

### పిఆర్ టి యుటిఎస్ జిల్లా అధ్యక్షులు ఈదునూరి రవీందర్ రెడ్డి




చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): నల్గొండ, వరంగల్, ఖమ్మం గ్రాడ్యుయేట్ ఎన్నికలలో భాగంగా ఓటరుగా నమోదు చేసుకోవడానికి జిల్లా పరిషత్ చెన్నారావుపేట పాఠశాలలో పిఆర్ టి యు టిఎస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీఫామ్-18 దరఖాస్తులను ఉపాధ్యాయులకు అందించారు.ఈ సందర్భంగాపిఆర్ టి యు టిఎస్ జిల్లా అధ్యక్షులు ఈదునూరి రవీందర్ రెడ్డి మాట్లాడారు. ఫిబ్రవరి 6వ తేదీ లోపు ఉపాధ్యాయులు వారి కుటుంబంలో అర్హులైన వారందరూ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మానుపాటి పాపమ్మ, బైరి సరళ, మండల అధ్యక్షులు పూజారి సురేందర్ , ప్రధాన కార్యదర్శి మహేందర్ , రాష్ట్ర బాధ్యులు పోలెపల్లి రవి, మండల బాధ్యులు ఇంద్రసేనారెడ్డి , అనిల్ కుమార్, పూదోట, సంతోష్ కుమార్, అనుపమా,అమీనా, క్రిష్ణా, నర్సింహారెడ్డి, అనిల్ కుమార్, లక్పతి, రజిని, తదితరులు పాల్గొన్నారు.

## కుల గణన నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

### కుల గణనకు చట్టబద్ధత కల్పించాలి

### బిసి సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్



మహాదేవపూర్, జనవరి 29. మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులగననకు నిర్ణయం తీసుకోవడాన్ని జాతీయ బీసీ సంఘం పక్షాన స్వాగతిస్తున్నామని బిసి సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పంతకాని శ్రీనివాస్ తెలిపారు.ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో బ్రిటిష్ పరిపాలనలో 1931లో చేసిన కుల గణన వివరాలతోనే నిర్ణయాలు తీసుకోవడంతో బీసీలు సామాజికంగా రాజకీయంగా తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన పేర్కొన్నారు.భారతదేశంలో ఇప్పటికే బీహార్ ప్రభుత్వం కులగననను రెండు విడతలుగా సర్వే నిర్వహించిందని అలాగే కర్ణాటక ప్రభుత్వం కూడా సో షి యో ఎకనామిక్ అండ్ ఎడ్యుకేషన్ సర్వే పేరుతో నిర్వహించారని మరోవైపు పక్క రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్ ఇటీవలే కులగణన ప్రక్రియను ప్రారంభించింది కానీ ఈ రాష్ట్రాల్లో సాంకేతికంగా కొన్ని ఇబ్బందులు ఏర్పడ్డాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రారంభించబోయే కుల గణనకు ఎలాంటి సాంకేతిక ఇబ్బందులు లేకుండా చట్టబద్ధత కల్పించి పూర్తిస్థాయిలో అధ్యయనం చేసి కులగలను ప్రారంభించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ప్రస్తుతం తెలంగాణలో బీసీలలో 128 కులాలు ఉన్నాయని తెలంగాణ రాష్ట్రం ఏర్పడినాటికి బీసీల్లో 112 కులాలు ఉండగా ఆ తర్వాత మరో 16 కులాలను చేర్చారని సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం 1931లో నిర్వహించిన కులగల ప్రకారం రాష్ట్రంలో బీసీల అధికంగా ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయని వివరించారు.వాటి ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు కల్పించడంతోపాటు రాజకీయంగా ప్రాధాన్యం ఇవ్వాలి బీసీలకు రాజ్యాంగ పరంగా రావలసిన హక్కులు నిధులు ఉద్యోగాలు ప్రమోషన్లు పొందాలంటే కులగననా ఎంతో అవసరంఉందన్నారు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నామినేటెడ్ పోస్టుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు ఎక్కువగా అవకాశాలు కల్పించాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ డిమాండ్ చేశారు,

## ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ మరియు సీడ్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం నియామకం



మొగుళ్లపల్లి (సూర్య మేజర్ న్యూస్): మొగుళ్ళపల్లి మండలంలోని ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ మరియు సీడ్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం..అసోసియేషన్ నాయకులు ఏలేటి నరసింహారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. అసోసియేషన్ మండల అధ్యక్షుడిగా ఏలేటి ప్రభురెడ్డి, ఉపాధ్యక్షులుగా పేర్వాల శ్రీనివాస్, లాండే శ్రీధర్, ప్రధాన కార్యదర్శిగా లింగంపల్లి తిరుపతి, కోశాధికారిగా జీవన్, ప్రచార కార్యదర్శిగా దార్ల శివాజీ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ మరియు సీడ్స్ అసోసియేషన్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## శ్రీను భౌతికదేహానికి కాంగ్రెస్ నాయకుల నివాళి



వర్ధన్నపేట, జనవరి29, (మేజర్ న్యూస్ సూర్య): వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని భవానికుంట తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకుడు అంగోతు శ్రీను (28) ఆదివారం గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు అందుబాటులో లేకపోవడం తో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వర్ధన్నపేట, పర్వతగిరి మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ,జాటోత్ శ్రీనివాస్ నాయక్, మాజీ జెడ్పీటీసీ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్ తో కలిసి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అనిమిరెడ్డి కృష్ణారెడ్డి శ్రీను భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో మైస సురేష్, సిలివేరు శ్రీధర్ యాదవ్ , వడ్లకొండ ఎల్లగౌడ్, బండి కుమార్, గబ్బెట సహదేవుడు, భూక్యా బాబు లాల్ నాయక్, ఖీమానాయక్, రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లా కేంద్రంలో

# సూర్య క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ



వరంగల్ జిల్లా ప్రతినిధి జనవరి 29మేజర్ న్యూస్ సూర్య వరంగల్ జిల్లా కేంద్రంలో సోమవారం 2024 సూర్య క్యాలెండర్ తో పాటు డైరీలను ఉమ్మడి జిల్లా బ్రాంచ్ మేనేజర్ నాగపురి శ్రీనివాస్ గౌడ్, ఉమ్మడి జిల్లా బ్యూరో చీఫ్ పురుషోత్తం వరంగల్ జిల్లా స్టాఫర్ బషీరుద్దీన్ ఆధ్వర్యంలో సూర్య జిల్లా కార్యాలయంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో నర్సంపేట ఆర్సీ ఇంచార్జ్ హారి ప్రసాద్,చెన్నారావ్ పేట వహీద్, ఖానాపూర్ కందలోజు శ్రీనివాస్, నల్లబెల్లి పెద్దబోయిన భిక్షపతి,సంగెం భాస్కర్,రాయపర్తి ఇబ్రహీం,పర్వతగిరి హరీష్,నెక్కొండరాజేష్ రిపోర్టర్లు పాల్గొన్నారు.

## నెట్ బాల్‌లో జాతీయ స్థాయికి ఎంపిక



కేసముద్రం, జనవరి 29, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం విలేజ్ లోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ విద్యార్థులు నెట్ బాల్ లో జాతీయస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇటీవల నాగార్జునసాగర్ లో జరిగిన రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలలో పాఠశాల నుంచి పాల్గొన్న విద్యార్థులు గద్దల వరుణ్ తేజ్, గుగులోతు ఐశ్వర్యలు అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఎంపికైన విద్యార్థులు ఈనెల 31న మధ్యప్రదేశ్ లో జరిగే 36వ జూనియర్,ఫాస్ట్ ఫైవ్ పోటీలలో పాల్గొంటారన్నారు. ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ చిర్ర నరేష్, గడ్డమీది నవీన్ కుమార్, పీ.ఈ.టి డెక్క లక్ష్మణ్, ఉపాధ్యాయులు అభినందించారు.



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న హంగర్ రిలీఫ్

కేసముద్రం, జనవరి 29, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నడుస్తున్న హంగర్ రిలీఫ్ ప్రోగ్రాం సోమవారం రోజు లయన్ రుద్ర శ్రీకాంత్ సహకారంతో కేసముద్రం స్టేషన్ లోని బ్రహ్మంగారి తండాలోని ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేసముద్రం లయన్స్ చాలా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని,కరోనా సమయంలో సైతం చాలా కార్యక్రమాలు చేశారని, హంగర్ రిలీఫ్ ప్రోగ్రాం తమ పిల్లల మధ్యన నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ ప్రోగ్రాం నెల రోజులు చేయడం అనేది గొప్ప విషయమని హెచ్ఎం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు బెజ్జం ప్రేమ్ కుమార్, సెక్రటరీ పరాంకుశం శ్రీహరి,ఎస్ఎం సి చైర్మన్ కోసల జవహర్ లాల్, లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కే చంద్రశేఖర్, ఫాస్ట్ జెడ్ సి ఎర్నం శ్రీరాములు, ఫాస్ట్ ట్రెజరర్ చింత కరుణాకర్, ఫాస్ట్ సెక్రటరీ లక్కాకుల సత్యనారాయణ, వార్డు మెంబర్ బానోత్ పద్మ బాలు నాయక్, కొడకండ్ల ప్రభాకర్,గోపి తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంగన్ వాడీ పిల్లలకు భోజనం ప్లేట్లు అందజేత



కేసముద్రం,జనవరి 29, మేజర్ న్యూస్ (సూర్య): లయన్స్ క్లబ్ ఆఫ్ మహబూబాబాద్ అధ్యక్షులు మాధవ పెద్ది వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం కేసముద్రం మండలంలోని అన్నారం, ధర్మారం తండ, తాళ్లపూస పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్ వాడీ కేంద్రాలలోని చిన్నారులకు, ఆయా పాఠశాలల లోని చిన్న పిల్లలకు120 మందికి భోజనం ప్లేట్లు అందజేశారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు మాధవ పెద్ది వెంకట్ రెడ్డి మాట్లాడుతూ..లయన్స్ క్లబ్ ఆఫ్ మహబూబాబాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలలో భాగంగా అంగన్ వాడీ కేంద్రాలలోని చిన్నారులకు స్టీల్ ప్లేట్లు అందజేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా అంగన్ వాడీ టీచర్లు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెంకట్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ బాధ్యులు అనుమాండ్ల వెంకటేశ్వర్లు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు బి.శ్రీధర్, ఎండి అబ్దుల్ సత్తార్, నాగన బోయిన వెంకటేశ్వర్లు,సూర్య ప్రకాష్,వట్నాల సత్యనారాయణ, వెంకట్రావు తోపాటు ఆయా అంగన్ వాడీ కేంద్రాల టీచర్లు,ఆయాలు పాల్గొన్నారు.

# ఘనంగా ఏకశిల విద్యాసంస్థల వార్షికోత్సవ వేడుకలు

## విద్యను ప్రపంచాన్ని జయించవచ్చు కాకతీయ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ తాటికొండ రమేష్

అయినవోలు మేజర్ న్యూస్ సూర్య జనవరి (29 ): ఉమ్మడి వరంగల్ జిల్లా పున్నేలు గ్రామ సమీపంలో వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై ఉన్న ఏకశిల ఈ -టెక్నో పాఠశాల, నందు విద్యాసంస్థల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాకతీయ యూనివర్సిటీ వైస్- చాన్సలర్ తాటికొండ రమేష్ మామునూరు డిఎస్పి బి వేణుగోపాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ఏకశిలా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతి రెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి కాకతీయ యూనివర్సిటీ వైస్- చాన్సలర్ తాటికొండ రమేష్ మాట్లాడుతూ కష్టపడి మీరుఅనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడమే గెలుపు కాదని, ఆ గెలుపు ఓ నలుగురికి ఉపయోగపడినప్పుడు





అదే అసలైన విజయం అని తెలిపారు. ఎంత ఎత్తుకు ఎదిగిన ఒదిగి ఉండాలనే లక్షణం ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలన్నారు. ఏదైనా సాధించాలని సంకల్పం ఉన్న వారు మొదట తమ బలహీనతలపై యుద్ధం ప్రకటించినప్పుడే విజయం తమ వాకిట్లో ఉంటుందని పునరుద్ఘాటించారు. మామునూరు డి.ఎస్.పి బి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ బాల్యం చాలా అమూల్యమైనదని , మంచి అలవాట్లు, సత్ప్రవర్తన కలిగి భారత పౌరుడిగా దేశానికి సేవ చేసే దిశగా అడుగులు వేయాలని హితవు పలికారు. సమాజం నీకేమిచ్చిందని కాదు సమాజానికి నువ్వేం చేసావని ఆలోచన దృక్పథం పెంపొందించుకోవాలన్నారు. ఏదైనా లక్ష్యాన్ని చేరుకోవాలని మొదలుపెట్టినప్పుడు ఎంతైతే పట్టుదలతో ఉంటామో ఆ పట్టుదల అనేది లక్ష్యం చేరేవరకు అంతే ఉండాలే కాని, లక్ష సాధనలో అలసత్వం పనికిరాదని తెలిపారు. ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ మా



ఏకశిల విద్యాసంస్థలు నిత్య నూతన ఒరవడితో, మంచి ఫలితాలతో,ఒక ప్రత్యేక శైలితో ముందుకు వెళ్తున్నాయని తెలిపారు. ప్రతి విద్యార్థి తాను జీవితంలో స్థిరపడడానికి కావలసిన వనరులు తమ ముందు ఎన్నో రకాలుగా ఉంటాయని కానీ వాటిని గుర్తించి, సద్వినియోగం చేసుకొని ఆ దిశగా పయనించినప్పుడే గెలుపు బావుట ఎగరేస్తారని అన్నారు. మీ యొక్క లక్ష్య సాధనలో, మీ తల్లిదండ్రులు మీపై పెట్టుకున్నకలలను నెరవెర్చుటలో , మీ ఉజ్వల భవిష్యత్తుకై ఏకశిల విద్యాసంస్థలు ఎల్లప్పుడు ముందుంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏకశిల విద్యాసంస్థల డైరెక్టర్ బేతి కొండల్ రెడ్డి ఎ. శివప్రసాద్, తేజ ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ వి.వి రమణ రెడ్డి , ఏకశిలా పాఠశాల అడ్మిన్ ఇంచార్జి ఎండి బాబా మాస్టారు వైస్ ప్రిన్సిపాల్ ఓ. రవికిరణ్ ,ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు, విధ్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలను ఖచ్చితంగా అమలుచేస్తాం

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



సంగెం జనవరి 29(మేజర్ న్యూస్ సూర్య): ఆరు గ్యారంటీలను ఖచ్చితంగా అమలు చేస్తామని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. మండలం లోని పోచమ్మ తండా గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని సోమవారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యేగా గెలిచి మొదటిసారిగా గ్రామానికి వచ్చిన రేవూరి ప్రకాశ్ రెడ్డి కి గ్రామస్తులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తో పాటు పంచాయతీ వార్డు సభ్యులు పుష్పగుచ్చం అందించి శాలువ కప్పి సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ సమస్యలను నా దృష్టికి తీసుకువచ్చారని ప్రాధాన్యత క్రమంలో వాటిని పూర్తి చేసేందుకు తాను కృషి చేస్తానని రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని అన్నారు. ప్రజల సహకారం ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యమని అందుకు మీ అందరి సహకారంతో గ్రామాల అభివృద్ధికి చిత్తశుద్ధితో తాను కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కళావతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చొల్లేటి మాధవ రెడ్డి, జిల్లా నాయకులు గుమ్మడి హరిబాబు,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు అచ్చ నాగరాజు, మండల నాయకులు జనగాం రమేష్, మడత కేశవులు, చింతల పల్లి సర్పంచ్ ఇండ్ల రవి,గవిచర్ల ఎంపిటిసి గూడ సంపత్ రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు బిక్కిరెడ్డి సంధ్య, అప్పాల కవిత, ఉప సర్పంచ్ రాధిక, మాజీ ఎంపిపి బొమ్మాల కట్టయ్య, నాయకులు మేకల అనిల్, కటుకూరి సంపత్, పాష వివిధ గ్రామ పార్టీల ఆద్యక్షులు, కార్యదర్శులు ,కార్యకర్తలు ,ప్రజలు పాల్గొన్నారు.

## సైన్స్ చెకుముకి టాలెంట్ టెస్ట్, స్పెల్ విజార్డ్ పోటీలలో జిల్లాస్థాయికి ఎంపికైన ఉప్పరపల్లి విద్యార్థులు



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావుపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన చెకుముకి సైన్స్ పోటీలలో మండల స్థాయి ప్రథమ స్థానాన్ని, ఎల్టా వారు నిర్వహించిన ఇంగ్లీష్ స్పెల్ విజార్డ్ పోటీలలో కూడా ప్రథమ స్థానాన్ని పొంది ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయ తెలిపారు. ఈ సందర్భంగా చెకుముకి సైన్స్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన చెలకలపల్లి సిద్ధార్థ, కళ్లెపు సాత్విక్, రెడ్డబోయిన నాగరాజు, ఇంగ్లీష్ స్పెల్ విజార్డ్ పోటీలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన కల్లెపు శ్రీజలను ప్రధానోపాధ్యాయురాలు జయతో పాటు ఉపాధ్యాయులు సునీత, శశిధర్, సంతోష్ కుమార్, పిన్నింటి బాలాజీ రావు, సిహెచ్ మాధవి, ఉదయ్ కుమార్, కె.మాధవి, జి సుందర్, టి మురళి, పిఈటి బి. రవీందర్, ఓ. కృష్ణ, కె. మోహన్ రావులు అభినందిం చారు. ఈ సందర్భంగా జయ మాట్లాడుతూ ఉప్పరపల్లి విద్యార్థులు అన్ని రంగాలలో ముందుంటున్నారని, జిల్లాస్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరచాలని కోరారు.

## విద్యార్థులకు వైద్య శిబిరం



కేసముద్రం,జనవరి 29, మేజర్ న్యూస్ (సూర్య): ఎనీమియా ముక్త భారత్ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని కల్వల జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఆర్.బి.ఎస్.కె డాక్టర్ శివరాం ఆధ్వర్యంలో పాఠశాలలోని 8,9,10వ తరగతి విద్యార్థులు 122 మందికి రక్తహీనత లోపాన్ని గుర్తించుటకై హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించి,తగిన ఆరోగ్య సూచనలు,మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్, ఆర్ బి ఎస్ కే ఫార్మసిస్ట్ సునీల్, ఏఎన్ఎం సుమలత, హేమలత, తబిత,ఆశా కార్యకర్తలు పద్మ,రజిత, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## సూర్య డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎస్పీ శబరిష్

ములుగు, సూర్యప్రతినిధి జనవరి 29 (మేజర్ న్యూస్): సూర్య పత్రిక డైరీ, క్యాలెండర్ ను జిల్లా ఎస్పీ శబరిష్ సోమవారం ఎస్పీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సమాజాన్ని ప్రభావితం చేసేలా వార్తలను వెలుగులోకి తీసుకురావాలని, ప్రభుత్వానికి అధికారులకు వార్తాపత్రికలు అనుసంధానంగా నిలుస్తున్నాయని ఈ సందర్భంగా ఎస్పి అన్నారు. అనంతరం జిల్లా అడిషనల్ ఎస్పీ బి సదానందం, జిల్లా రోడ్డు రవాణా శాఖ అధికారి బరగాడి శ్రీనివాస్, మలుగు సిఐ రంజిత్ కుమార్లతో డైరీ క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూర్య జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అంకం వినయ్ కుమార్, వెంకటాపూర్ రిపోర్టర్ మహ్మద్ రఫీ, తాడ్వాయి రిపోర్టర్ చింతల సంపత్, వాజేడు రిపోర్టర్ కొత్తగట్టు సంతోష్



కుమార్, ఏటూరునాగారం రిపోర్టర్ పెండ్యాల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.







## కార్యకర్తల కుటుంబాలకు బిఆర్ఎస్ ఎల్లవేళలా అండగా ఉంటుంది



### మహబూబాబాద్ ఎంపీ మాలోతు కవిత, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): కార్యకర్తల కుటుంబాలకు బిఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని మహబూబాబాద్ ఎంపీ మాలోతు కవిత, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిలు అన్నారు. మండలంలోని బోడ మాణిక్యం తండా గ్రామానికి చెందిన బోడ సురేష్ అనే బిఆర్ఎస్ కార్యకర్త గత కొద్దిరోజుల క్రితం మరణించాడు. బిఆర్ఎస్ పార్టీ నుండి మంజూరైన రూ.2 లక్షల ఇన్సూరెన్స్ చెక్కును బాధిత కుటుంబానికి వారు సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బానోతు పత్తి నాయక్, బిఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు బాల్నె వెంకన్న, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ రఫీ, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ అబ్దుల్ గఫార్, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నమిండ్ల సురేష్, కుసుమ నరేందర్, బోడ బద్దు నాయక్, బోడమాణిక్యం తండా గ్రామ సర్పంచ్ బోడ ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన

## ముఖ్య అతిథిగా హాజరైన ఇంగ్లీష్ మాస్టర్ నరసింహా రావు



హనుమకొండ, జనవరి 29, మేజర్ న్యూస్: వారంతా చిన్ననాటి ప్రాణ స్నేహితులు... కలిసి ఆడారు... పాడారు...అందరూ కలిసి చదువుకున్నారు. ఉన్నత చదువుల కోసం తలో దారి పట్టారు. ఇంకేముంది అంతా దూరమైనారు. అలా దూరమైనా అలనాటి బాల్య మిత్రులు ఆదివారం రోజున పూర్వగా కలుసుకున్నారు. అలా కలుసుకున్నా, ఆ బాల్య మిత్రుల్లోని ఆనందం అంతా ఇంతా కాదు, 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుకున్న వారు దాదాపు 30 సంవత్సరాల తర్వాత కలవడంతో ఒక్కసారిగా అందరిలో మౌనంతో నిండిన భారం,గుండె బరువెక్కింది, చూడగానే కళ్ళ వెంబడి ఆనందా కరమైన నీటి ధారలు.ఒకరిని ఒక్కరూ పలకరించుకుంటూ ఆప్యాయంగా, ఆనందంగా, గుండెలకు హత్తుకుని,కౌగిలించుకుంటూ ఆనందంగా గడిపారు. ఈ అపూర్వ సంఘటన ఆదివారం రోజున మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని 'అనంతారం' దగ్గర గల ఓ రిసార్ట్ లో మా మిత్రులైన పత్తి కృష్ణ, రవి,శేఖర్, హరిబాబు, సురేందర్ ల ఆధ్వరయంలో జరిగింది.1992–93 సంవత్సరంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఏర్పరచుకొని దాదాపు 70 మంది పూర్వ విద్యార్థులు కలుసుకుని ఉదయం నుండి సాయంత్రం వరకు ఆనందంగా ,ఉత్సాహంగా,ఉల్లాసంగా గడిపారు. 'అరేయ్ నన్ను గుర్తు పట్టావా..?, ఎంటిరా నువ్వు ఇంతలా మారి పోయావేంటి అంటూ పలకరింపులు, నవ్వులు,చిలిపి చేష్టల జ్ఞాపకాలతో బాల్య మిత్రుల సంతోషాలకు అవధుల్లేకుండా పోయాయి. ఈ అంతులేని ఆనందానికి,పట్టరాని సంతోషానికి వేదికగా నిలిచిన ఈ కార్యక్రమానికి అలనాటి ఇంగ్లీష్ మాస్టర్ నరసింహా రావు సార్ ముఖ్య



అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు ఎప్పుడూ కలిసి మెలిసి ఉండాలని,కష్ట సుఖాలలో ఒకరికి ఒకరు సహకరించుకోవాలని సూచించారు.స్నేహితులు ఎంత ఎత్తుకు ఎదిగినప్పటికి ఆనాటి మిత్రులను మరిచి పోకుడదని ఆయన అన్నారు. ప్రతి విద్యార్థికి మంచి చెడులు నిర్ణయించేది పదవ తరగతి గది అని పాత జ్ఞాపకాలను గుర్తుచేశారు.ఈ సందర్భంగా మా గురువైన నరసింహా రావు సారును ఆత్మీయంగా గౌరవంగా సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పదవ తరగతి పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# అందరి సమన్వయంతో మహాజాతరను విజయవంతం చేద్దాం

## ఐటీడీఏ పీవో అంకిత్

తాడ్వాయి జనవరి 29 మేజర్ న్యూస్ సూర్య: అందరి సమన్వయంతో మహాజాతరను విజయవంతం చేద్దామని ఐ టి డి పి ఓ అంకిత్ అన్నారు. సోమవారం పూజారులతో జాతరపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూజారుల సమస్యలు ఎండోమెంట్ క్యాడర్ను సహాయ కమీషనర్ నుండి డిప్యూటీ కమీషనర్గా అప్గ్రేడ్ చేయడం, కొండాయి నుండి గోవిందరాజులు, పొను గొండ్ల నుండి లక్ష్మీపురం మీదుగా పెద్దిగిద్దరాజులను తీసుకు రావడానికి రోప్ పార్టీతో పాటు డిఎస్పీ స్థాయి అధికారితో పోలీసు భద్రతను ఏర్పాటు చేయలని చిలుకలగుట్ట నుంచి సమ్మక్క, కన్నెపల్లి నుంచి సారలమ్మ అమ్మవారిని తీసుకొచ్చే సమయంలో మూడంచెల భద్రత గోవిందరాజులు ,పడిగిద్దరాజు పూజారులకు ఎండోమెంట్స్ శాశ్వత గదులు ఆలయానికి కేటాయించిన స్థలంలో శాశ్వత అభివృద్ధి పనులు



వసతి సౌకర్యాలు వాటిపై పూజారులతో చర్చించారు. సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ వసంతరావు, రాజ్కుమార్, పూజల సంఘం అధ్యక్షుడు జగ్గారావు, పూజారులు వెంకటేశ్వర్లు,గోవర్ధన్, ప్రభాకర్, నర్సింగరావు,బోజారావు,రమేష్ , రాజేశ్వర్, పూర్ణ చందర్,జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.



# బాధితులు తమ సమస్యలను నిర్భయంగా తెలపాలి

## జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

భూపాలపల్లి టౌన్ జనవరి 29 మేజర్ న్యూస్ సూర్య:బాధితులు తమ సమస్యలను నిర్భయంగా తెలపాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. శాంతి భద్రతలకు సంబంధించి స్వేచ్ఛగా బాధితులు తమ సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకురావాలన్నారు. సోమవారం ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన 14 మంది పిర్యాదుదారుల నుంచి ఎస్పీ ఫిర్యాదులు స్వీకరించి, వారి సమస్యలను ఓపిగ్గా విని, సంబంధిత పోలీస్ అధికారులతో మాట్లాడి, బాధితుల ఫిర్యాదులను, వేగంగా పరిష్కరించాలని అన్నారు. సునిషితమైన అంశాలకు సంబంధించి ఫిర్యాదుల విషయంలో కౌన్సిలింగ్ నిర్వహించాలని, పోలీసు అధికారులను ఎస్పి ఆదేశించారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే: పెద్ది



నల్లబెల్లి మేజర్ న్యూస్ సూర్య: నల్లబెల్లి మండలం నారక్కపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు , పి ఎ సి ఎస్ డైరెక్టర్. చెన్నమల్ల నర్సయ్య మృతి చెందగా అతని మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సంతాపాన్ని వ్యక్తం చేస్తూ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోతు సారంగపాణి గ్రామ పార్టీ అధ్యక్షుడు కాట్కూరి శ్రీనివాస్. కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్. పార్టీ ముఖ్య నాయకులు, ఎంపిటిసిలు, సర్పంచ్ లు, క్లస్టర్ భాద్యులు, తదితరులు ఉన్నారు.

## బాధితుడిని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేత

### కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పెద్ది కృష్ణమూర్తి గౌడ్

దేవరుప్పుల జనవరి 29 (మేజర్ న్యూస్ సూర్య): దేవరుప్పుల మండలంలోని మన్ పహాడ్ గ్రామానికి చెందిన నాంచారి సోమయ్య తండ్రి వెంకయ్య గత వారం రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురై హైద్రాబాద్ లోని ఓ ప్రైవేటు హాస్పిటల్ లో చికిత్స తీసుకొని తన సొంత గ్రామం మన్ పహాడ్ కు రాగా



విషయం తెలుసుకున్న దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ సోమవారం వారి ఇంటికి వెళ్లి బాధితుడిని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మన్ పహాడ్ గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జోగు యాకన్న మాజీ సర్పంచ్ పారిపెల్లి శ్రీను సీతా మల్లేష్ జోగు మల్లయ్య జోగు ఉప్పన్న దావుల యాకన్న కడారి శేఖర్ జోగు సోమయ్య చింతకింది కొండయ్య చింతకింది యాదగిరి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంగ్లీషు స్పెల్ విజర్డ్, డ్రామా పోటీలలో జిల్లా స్థాయికి ఎంపిక

**మండల స్థాయి ఇంగ్లీషు పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులు**



మహాదేవపూర్, జనవరి 29, మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ లాంగ్వేజ్ తెలంగాణా టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం మండల స్థాయిలో స్పెల్ విజర్డు,డ్రామా పోటీలను నిర్వహించారు.ఈ సందర్భంగా పోటీలలో పాల్గొన్న మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, కే జి బి వి పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో స్పెల్ విజార్డ్ విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు) మహాదేవపూర్ విద్యార్థి సి హెచ్ అన్విత మొదటి స్థానంలో నిలిచింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు విద్యార్థి అభిరామ్ రెండవ స్థానం లో నిలిచారు. డ్రామా పోటీలలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నుండి సిహెచ్ రాంచరణ్ టీం జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. కేజీబీవీ పాఠశాలల విభాగంలో మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల విద్యార్థిని భార్గవి స్పెల్ విజర్డ్ కి ఎంపికైనటు ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ కన్వీనర్ బొల్లం సతీష్ పేర్కొన్నారు, ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు జ్ఞాపికాలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మడక మధు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దొంతిని కలిసిన ఎమ్మార్పీఎస్ టీఎస్ నాయకులు



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని ఎమ్మార్పీఎస్ టీఎస్ మాజీ మండల అధ్యక్షులు ఆకుల పెళ్లి ఉప్పలయ్య, మాజీ ప్రధాన కార్యదర్శి మైదం మాణిక్యంలు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

# పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉండాల్సిందే



## బిఆర్ఎస్ కౌన్సిలర్లకు విప్ జారీ

## హాజరు కానీ సభ్యులు గుంటి రజినికిషన్, ఎండి. పాషా,దార్ల రమాదేవిలు

## పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకట నారాయణ గౌడ్

నర్సంపేట ప్రతినిధి : మేజర్ న్యూస్ (సూర్య ): నర్సంపేట మున్సిపాలిటీ అవిశ్వాస తీర్మానంపై సోమవారం పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి నేతృత్వంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి 15 మంది సభ్యులు మాత్రమే హాజరు కాగా మిగతా ముగ్గురు సభ్యులు గుంటి రజినికిషన్, ఎండి. పాషా,దార్ల రమాదేవిలు హాజరు కాలేదు.

ఈ ముగ్గురు గత కొన్ని రోజులుగా పార్టీకి అందుబాటులో రావడం లేదని, క్యాంపులను నిర్వహించడానికి పార్టీ ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్ అన్నారు.ఆదివారం కొన్ని వార్త పత్రికల్లో వచ్చిన వార్తలన్నీ అవాస్తవాలని,పార్టీ నిర్ణయాన్ని విప్ ద్వారా సభ్యులకు అందచేయగా ఈ 15 మంది సభ్యులు మాత్రం పార్టీకి అనుకూలంగా స్వీకరించడం జరిగిందని,ఈ విప్ ను తీసుకోడానికి అందుబాటులో లేని ఈ ముగ్గురు సభ్యులపై పార్టీ తదుపరి చర్యలు తీసుకుంటుందని నాగెల్లి వెంకట నారాయణ గౌడ్ అన్నారు.

# ఎన్ఎస్ఆర్ వైద్యశాల ఆధ్వర్యంలో ఉచితవైద్య శిబిరం

నల్లబెల్లి మేజర్ న్యూస్ సూర్య: నల్లబెల్లి మండల కేంద్రంలో గల గ్రామపంచాయతీ వరణంలో సోమవారం ఎన్ఎస్ఆర్ వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు నిత్యం కలుషితనీరు సేవించి అనారోగ్యం పాలు కాకుండా ప్రతి వ్యక్తి వేడి చేసి చల్లార్చిన నీటిని సేవించాలని అపోలో రిచ్ ఎన్ఎస్ఆర్ వైద్యశాల వరంగల్ వైద్యులు ఏ నరేంద్ర అబ్దుల్ కవి పేర్కొన్నారు. ఉచిత శిబిరానికి సుమారు మండల కేంద్రానికి చెందిన 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ప్రతి వ్యక్తిగత శుభ్రత పాటించడంతో పాటు ఎప్పటికప్పుడు పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని వారు సూచించారు. ఆరోగ్య సమస్యలు ఎదురైనప్పుడు వెంటనే వైద్యులను సంప్రదించడం పెద్ద వైద్యం కోసమైతే ఆరోగ్యశ్రీని సద్వినియోగపరచుకొని తక్షణమే వైద్య చేయించుకుని ఆరోగ్యవంతులుగా కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నాన్న బోయిన రాజారాం గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు నాగలి శ్రీనివాస్. పంచాయతీ కార్యదర్శి ధర్మేందర్. ఎన్ఎస్ఆర్ సిబ్బంది కోటేష్



మహేష్ అఖిల వైష్ణవి సౌమ్య శైలజ.రైతు సమన్వయ సమితి గ్రామ కమిటీ సభ్యుడు పోతునూరి సుభాష్. కోల.లింగయ్య. అఫ్జల్. స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ డిప్యూటేషన్ రద్దు చేయాలి: డిటిఫ్ జిల్లా అధ్యక్షులు రమణారెడ్డి

కాటారం, జనవరి 29, మేజర్ సూర్యా న్యూస్: జిల్లాలోని ఉపాధ్యాయుల అక్రమ డ్రిప్టేషన్లను రద్దు చేయాలని డిటిహెచ్ జిల్లా అధ్యక్షులు రమణారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో డెమోక్రటిక్ టీచర్ ఫెడరేషన్ తెలంగాణ క్యాలెండర్ డైరీ ఆవిష్కరించారు. డైరీ కార్యక్రమం అనంతరం ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ 317 ద్వారా వేరువేరు జిల్లాలకు బదిలేని ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ప్రస్తుత సబ్జెక్టు టీచర్లు లేని పాఠశాలలో విద్యా వాలంటీర్లను నియమించి, డీఎస్సీ ద్వారా రెగ్యులర్ టీచర్లను నియమించాలని కోరారు. పెండింగ్లో ఉన్న మెడికల్, పిఆర్సి, డి ఎలను అన్నింటిని చెల్లించాలని, పిఆర్సి కమిటీతో ఫిట్మెంట్ నిర్ణయించి వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. పాఠశాలలలో స్కావెంజర్లు, అటెండర్ లేక పరిశుభ్రంగా మారి విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని తెలిపారు. మధ్యాహ్న భోజన ఖర్చులను పెంచుతూ ఆ వర్గాలకు పనిచేస్తున్న వారి వేతనాలు పెంచుతూ ప్రతి నెల నెల బిల్లు చెల్లించే విధంగా చూడాలని కోరారు. మన ఊరి మనబడి కార్యక్రమ కింద సెలెక్ట్ అయిన పాఠశాలలో మరమ్మత్తులు ప్రారంభించి బడ్జెట్ విడుదల కాలేదన్న కారణంతో ఆపివేశారని వాటిని వెంటనే ప్రారంభించి పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులో తీసుకువచ్చే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ తిరుపతి, జిల్లా కార్యదర్శి కాటారం డివిజన్ బాధ్యులు ఏ బోజ్యా నాయక్, రాష్ట్ర కౌన్సిలర్ జై కరుణాకర్ రావు, మండల అధ్యక్షులు కే రాజేశం, ఏ లక్ష్మణ్ నాయక్, సుదర్శన్, సంజీవరెడ్డి, భాగ్యలక్ష్మి, గణపతి నాయక్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

